## రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి దయానందకు సన్మాన కార్యక్రమం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**జాతీయ పెన్షనర్స్ దినోత్సవంలి " సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కందుకూరు వారి ఆధ్వర్యంలో జనార్ధన స్వామి కళ్యాణ మండపం లో 1952 సంవత్సరంలో జన్మించి పదవి విరమణ చేసిన సీనియర్లకు సన్మాన కార్యక్రమ బుధవారంజరిగింది.ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి సూరపోగు. దయానందం కు చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూరపోగు. దయానందంకు ఏఐఎస్ఎఫ్ శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు సన్మానం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి** ఈ,స్థానిక శ్రీ స్కంద పురి జనార్ధన స్వామి వారి కళ్యాణ మండపంలో రిటైర్డ్ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం బాధ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో విశ్రాంత పి ఆర్ .డి ఈ మంచిరాజు వెంకట మురళీమోహన్ ,మాదాల మాల్యాద్రి, విశ్రాంత హెచ్ఎం. బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక కొమరోలు పోలీస్ స్టేషన్లో బుధవారం రౌడీషీటర్లకు రామకోటయ్య కౌన్సిలింగ్ ఇచ్చారు





**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** ఈ సందర్భంగా %ఎఱ% రామకోటయ్య మాట్లాడుతూ గతంలో వివిధ కారణాల చేత రౌడీ షీటర్ గా నమోదయినారని అందువల్ల మీ ఫేసు మరియు వేలిముద్రలు రెండు తెలుగు రాష్ట్రాలలోని పోలీసుల వద్దా ఉన్నాయని, వాటి ద్వారా మిరు ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగిన గుర్తిస్తామని హెచ్చరించారు. కావున మీరు సత్ప్రవర్తనతో మెలిగి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు,నేరాలకు, ఘోరలకు పాల్పడకుండా ఉన్నట్లు మాకు భావిస్తే రౌడీ షీటర్ గా ఎత్తివేస్తామని అన్నారు. మీరు పోలీసులకు అందుబాటులో ఉండాలన్నారు. కొమరోలు మండలంలో 22 మంది రౌడీ షీటర్లుగా నమోదై ఉన్నారని వీరి సంఖ్యను రాబోయే రోజుల్లో తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రౌడీషీటర్ల పూర్తి సమాచారాన్ని ప్రతి పోలీస్ స్టేషన్లో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, పోలీసులు పాల్గొన్నారు...

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మంకందుకూరు రూరల్,** ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ సూపరింటెండెంట్ ఇంద్రాణి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా బుధవారం జరిగాయి.. ఈ సందర్భంగా ఇటీవల కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన డెంటల్ డాక్టర్ డా. మహేష్ రెడ్డి , హాస్పిటల్ ఏవో సౌభాగ్యం లకు సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్స్ సూపరింటెండెంట్ ఇంద్రాణి మాట్లాడుతూ, డా. మహేష్ రెడ్డి కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసిన కాలంలో రోగులకు అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించారని ప్రశంసించారు. అలాగే హాస్పిటల్ ఏవో సౌభాగ్యం పరిపాలనా వ్యవహారాల్లో చూపిన కృషి, సమర్థత అభినందనీయమని తెలిపారు.క్రిస్మస్ సందేశాన్ని తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సేవా భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం అతిథులకు శాలువాలు, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు వెంకట్ రెడ్డి , కళ్యాణ్, ధర్మతేజ ప్రసాద్, శ్రీకాంత్, రమాప్రియ, చందనా, నర్సింగ్ సిబ్బంది, పరిపాలనా సిబ్బంది , తదితరులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆచూకీ తెలపగలరు




**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.....** పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఈరోజు అనగా తేదీ.17.12.2025 ఉదయం సుమారు 6 గంటలకు సమయంలో దేవరాజు గట్టు- కుంట మధ్యలో తోకపల్లి గ్రామ సమీపాన %చీఎ.544-ఱ% నేషనల్ హైవే పైన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో గాయములై ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఈ సాయంత్రం మూడున్నర గంటలకు సమయంలో చనిపోవడం జరిగింది. ఈ వ్యక్తి ఎవరన్నది అతని ఆచూకీ తెలియడం లేదు కావున మీడియా మిత్రులందరూ మరియు ఇతర గ్రూప్ సభ్యులు మీ గ్రూపులలో ఈ వార్తను ప్రచురించి ఆచూకీ తెలియచేయగలరు. ఎవరు అన్నది తెలిసిన యెడల ఈ క్రింది తెలిపిన పెద్దారవీడు ఎస్సై మొబైల్ నెంబర్.9121102186 కి ఫోన్ చేయగలరు.....





**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా ....** కంభం నూతన ఎస్సై గా శివ కృష్ణ రెడ్డి బాధ్యతలు స్వీకరణ. కంభంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై నరసింహారావు ఒంగోలు విఆర్ కి బదిలీ...

## దోర్నాల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన యస్. వెంకట రమణయ్య




**క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా....** దోర్నాల పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఎస్ఐ గా యస్. వెంకట రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయసేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు... ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు..

## వాట్సాప్ గవర్నెన్స్తో ప్రకాశం పోలీస్ మరింత ముందుకు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా....** ప్రకాశం జిల్లా ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు కోరారు. జిల్లా ఐటీ విభాగం పోలీసులు మంగళవారం కీలక ప్రకటన చేశారు. ఈ సేవల్లో చలానా చెల్లింపులు, ఎఫ్ఎఆర్ డౌన్లోడ్, కేసుల స్థితిగతులను తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు 9552300009 నంబర్ ను సేవ్ చేసి, 'హాయ్' అని మెసేజ్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చని సూచించారు.....

## వరవకట్ట పనులను పరిశీలిస్తున్న.. షేక్ హాజీ గౌస్ (టిడిపి మండల ప్రధాన కార్యదర్శి)





**పామూరు, డిసెంబర్17, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని ఇరువూరు రోడ్డు వద్ద ఉన్న వరవకట్ట లైన్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న కాలువ పూడికతీత చిల్లచెట్ల తొలగించడం పనులను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్. పరిశీలించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ అరవింద ,మండల ఆర్ఆర్ రఫీ, మోబినా మౌలాలి, పత్తు మస్తాన్, షాకీబ్, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం లో దివ్యాంగుల సమస్యలపై అవగాహన సదస్సు

**డిసెంబర్ 17 క్రైం కౌంటర్ న్యూస్ :** ధర్మవరం టౌన్ నందు దివ్యాంగుల సమస్యల పరిష్కారం, హక్కులపై అవగాహన కల్పించేందుకు సక్షమ్ ధర్మవరం శాఖ %-% శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి గారి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, దివ్యాంగులు గౌరవంగా జీవించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, ముఖ్యంగా పెన్షన్లు, వైద్య సహాయం, ఉపాధి అవకాశాలు, గుర్తింపు కార్డులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాల్లో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని తెలిపారు.

